డొంక రోడ్లకు కొత్తకళ..!

- గతేడాది మంజూరైన నిధులతో చకచకా పనులు
- రెండో దఫాగా మరో రూ.2.40 కోట్లు మంజూరు
- కలెక్టర్‌కు చెక్కు అందజేసిన మంత్రి పువ్వాడ



గతేడాది మంజూరైన నిధులతో అభివృద్ధి చేసిన డొంక రోడ్డు (ఇన్‌సెట్) కలెక్టర్ గౌతమ్‌కు చెక్కు ఇస్తున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

రఘునాథపాలెం: గ్రామాల్లో రహదారుల కాదు.. పల్లెల్లో రైతులు వ్యవసాయ పనుల నిమిత్తం రాకపోకలు సాగించే డొంక రోడ్లు సైతం రఘునాథపాలెం మండలంలో కొత్త కళ సంతరించుకుంటున్నాయి. గతంలో ఎన్నడూలేని విధంగా విద్యుత్‌శాఖ ద్వారా వచ్చే సీఎస్ఆర్ నిధులను మండలంలో డొంక రోడ్ల అభివృద్ధి కేటాయిస్తున్నారు. మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రాతినిధ్యం వహిస్తున్న ఖమ్మం నియోజకవర్గంలోని రఘునాథపాలెం మండలానికి గత ఏడాది రూ.2కోట్లు మంజూరు చేయగా, గుర్తించిన 29 రహదారుల అభివృద్ధి పనులు చేపట్టారు. ఆయా పనులు 60 శాతం మేర పూర్తయ్యాయని అధికారులు చెబుతున్నారు. ఇంతలోనే మరో దఫా ట్రాన్స్‌కో నుంచి రూ.2.40కోట్ల సీఎస్ఆర్ నిధులు మంజూరయ్యాయి. ఈ మేరకు మరికొన్ని డొంక రోడ్ల అభివృద్ధి కోసం చెక్కును కలెక్టర్ గౌతమ్‌కు మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ గురువారం అందజేశారు.

రాకపోకలు సాఫీగా..

కంపచెట్లు, గుట్టలు, పుట్టలు, బండరాళ్లతో ఉన్న డొంకరోడ్లపై రాకపోకలు సాగించాలంటే రైతులకు ఇబ్బందిగా ఉండేది. ఇక వర్షాకాలంలోనైతే పరిస్థితి మరీ దారుణంగా మారేది. ఉదయం మాటేమో కానీ రాత్రివేళ పొలాల నుంచి రావాలన్నా, పంట ఉత్పత్తులు తీసుకురావాలన్నా అవస్థ పడేవారు. ఈ నేపథ్యాన మండలంలో డొంక రోడ్ల అభివృద్ధికి గత ఏడాది రూ.2కోట్లు మంజూరు కాగా పలు చోట్ల అభివృద్ధి చేశారు. ఇప్పుడు మరో రూ.2.40 కోట్లు రావడంతో మిగిలిన చోట్ల కూడా డొంక రోడ్ల అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. ఈ నిధులతో రెవెన్యూ రికార్డుల ప్రకారం గుర్తించిన డొంక రోడ్లకు ఇరువైపులా డ్రెయిన్లు తవ్వడమే కాక రోడ్లు చదును చేసి గ్రావెల్ వేసి రోలింగ్ చేయడం ద్వారా అభివృద్ధి చేస్తారు.

రైతులు ఆనందపడుతున్నారు



గతంలో డొంకరోడ్డు ఉందనే ఆనవాళ్లు కూడా కనిపించకపోయేవి. కానీ ఇప్పుడు ఇరువైపులా డ్రెయిన్లు తవ్వి.. గ్రావెల్ వేసి చదువును చేయిస్తుండడంతో రైతులు పొలాలకు వెళ్లేందుకు మంచి రోడ్లు అందుబాటులోకి వస్తున్నాయి. మా పంచాయతీ పరిధిలో రెండు రోడ్ల అభివృద్ధితో రైతులు ఆనందంగా పొలాలకు వెళ్తొస్తున్నారు.

– బండి వెంకన్న, సర్పంచ్, మల్లేపల్లి

గల్లీల్లోనే కాదు పొలాలకూ రోడ్లు



గ్రామాల్లో గల్లీగల్లీకి సిమెంటు రోడ్లు వేస్తున్నట్లుగానే.. రైతులు పొలాలకు వెళ్లడానికి ఇబ్బంది లేకుండా డొంక రోడ్లు అభివృద్ధి చెందుతున్నాయి. గతంలో ఎవరూ కూడా ఈ విషయాన్ని పట్టించుకోలేదు. కానీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ చొరవ తీసుకుని నిధులు కేటాయిస్తున్నారు. డొంక రోడ్ల అభివృద్ధితో రైతుల ఇక్కట్లు తీరాయి.

– మాలోత్ ప్రియాంక, జెడ్పీటీసీ

గత పనుల్లో 60 శాతం పూర్తి



గత ఏడాది ట్రాన్స్‌కో సీఎస్ఆర్ గ్రాంట్ నుండి మంజూరైన రూ.2కోట్లతో మండలంలో 29 డొంకరోడ్లను అభివృద్ధి చేస్తున్నాం. ఇందులో ఇప్పటికే 60శాతం పనులు పూర్తయ్యాయి. మిగిలిన పనులు ఈనెల చివరి నాటికి పూర్తవుతాయి. తాజాగా మంజూరైన నిధులతో మండలంలో మిగిలిన డొంకరోడ్ల అభివృద్ధి పూర్తవుతుంది.

– ఆదిత్య రాజు, ఏఈ, పీఆర్

క్లుప్తంగా

బాధ్యతలు స్వీకరించిన వన్‌టౌన్ సీఐ



సీపీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న సీఐ స్వామి

ఖమ్మంక్రైం: ఖమ్మం వన్‌టౌన్ సీఐగా స్వామి గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఖమ్మం జీఆర్‌పీ సీఐతో పాటు, మహిళా పోలీస్‌స్టేషన్ సీఐగా స్వామి విధులు నిర్వర్తించారు. అదేవిధంగా భద్రాచలంలో పనిచేశారు. అనంతరం బదిలీపై ఖమ్మం వన్‌టౌన్ సీఐగా వచ్చారు. ఈ సందర్భంగా సీపీ విష్ణుయస్ వారియర్‌ను కలిశారు.

ఆర్థికసాయం



కాటి కాపరులకు నగదు ఇస్తున్న ఉమారాణి

ఖమ్మం మామిళ్లగూడెం: ఖమ్మం గాంధీనగర్‌కు చెందిన 33వ డివిజన్ కార్పొరేటర్ తోట ఉమారాణి, వీరభద్రం ఆధ్వర్యంలో కాటికాపరి జాంబవంతుడు సొసైటీ, హిందూ శ్మశానవాటిక ప్రధాన కార్యదర్శి బాబు, కాటికాపర్లకు రూ.15,000లు విరతణగా గురువారం అందజేశారు. కాటికాపర్లు వారి సంపాదనలో సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పంది వేణు, కొలికపొంగు సెదులు, కాశయ్య, పడిశాల వీరస్వామి, గట్టికొండ చుక్కయ్య, ఏపూరి తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

కంటివెలుగు శిబిరం ప్రారంభం

ఖమ్మంరూరల్: మండలంలోని మంగళగూడెంలో ఏర్పాటు చేసి కంటివెలుగు శిబిరాన్ని గురువారం ఎంపీపీ బెల్లం ఉమా ప్రారంభించారు. సర్పంచ్ ఏ.రాధిక, ఎంపీటీసీ సైదాభి, సొసైటీ డైరెక్టర్ ఎండపల్లి. రవి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బెల్లం వేణు, నర్సయ్య, వి.సంపత్ కుమార్ పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న సీఐ రాజిరెడ్డి

ఖమ్మంరూరల్: ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని రూరల్ సీఐ రాజిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని రెడ్డిపల్లిలో 10 స్టార్ యూత్ సభ్యులు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ క్లైం ముత్తయ్య, లింగా వెంకటనారాయణ, వీరారెడ్డి, నర్సిరెడ్డి, శ్యాంరెడ్డి, మనాకర్‌రెడ్డి, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	దసరా
వినోద	బలగం
సాయిరాం	మీటర్
ఆదిత్య	రావణాసుర
శ్రీనివాస	రావణాసుర
సుందర్	ది పోప్స్ ఎక్సోరిస్ట్ (తెలుగు)

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	18	బచ్చలికూర	2
వంకాయ	30		10
బెండకాయ	26	పాలకూర	3
పచ్చిమిర్చి	40		20
కాకర	38	చుక్కకూర	2
బీర	60		10
దొండ	26	తోటకూర	2
పొట్లకాయ	38		10
చిక్కుడు	66	గోంగూర	2
గోరుచిక్కుడు	46		10
క్యాబేజీ	16	మెంతికూర	5
క్యాలీఫ్లవర్	25		20
ఆలుగడ్డ	20	కొత్తిమీర	1
చామగడ్డ	50		15
క్యారెట్	24	పుదీన	1
క్యాప్సికం	56		15

-ఖమ్మం వ్యవసాయం

'రన్ ఫర్ జీసస్' ర్యాలీని విజయవంతం చేయండి



మాట్లాడుతున్న నిర్వాహకులు

ఖమ్మంఅర్బన్: ఖమ్మం నగరంలో శనివారం నిర్వహించనున్న రన్ ఫర్ జీసస్ ర్యాలీని విజయవంతం చేయాలని క్రైస్తవ సంఘం నాయకులు కోరారు. గురువారం క్రైస్తవులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఈర్యాలీ ఉదయం 6.00 గంటలకు ఎన్టీఆర్ సర్కిల్ నుంచి చర్చి కాంపౌండ్ వరకు నిర్వహిస్తామన్నారు. పాస్టర్ పి.జేకర్యా, హెచ్.రావు, టౌన్ పాస్టర్స్ ఫెలోషిప్ ఫౌండర్, జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ మహాసేన జిల్లా అధ్యక్షుడు మంద సంజీవరావు, రన్ ఫర్ జీసస్ కన్వీనర్ సిహెచ్.రమేష్ బాబు, టీసీసీ జిల్లా అధ్యక్షుడు టి.మధుసూదన్, నాయకులు ఎం.జార్జి ముల్లర్, పాస్టర్ బి.పాల్, ఇమ్మానుయేలు, జగన్, కె.సామ్యేలు, ఎల్.రత్నం, జోసఫ్ నాయక్, బి.జాన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్లు ఆవిష్కరణ

ఖమ్మంమయూరిసెంటర్: ఏప్రిల్ 14 నుంచి 21 వరకు జరగనున్న సీపీఐ ప్రజాపోరు యాత్ర పోస్టర్లను గురువారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు మాట్లాడుతూ... 14న సత్తుపల్లిలో ప్రారంభమై జిల్లాలో యాత్ర సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వరరావు, మేకల శ్రీనివాసరావు, రావి శివరామకృష్ణ పాల్గొన్నారు.

కూసుమంచి: సీపీఐ ఆధ్వర్యంలో ఈనెల 14 నుండి చేపట్టే ప్రజా పోరుయాత్రను విజయవంతం చేయాలని మండలంలోని గైగోళ్లపల్లి గ్రామంలో యాత్ర పోస్టర్లను ఆయన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సమితి సభ్యులు గుండె పొంగు మల్లేష్ , పార్టీ మండల కార్యదర్శి భూక్యా నర్సింహా, సహాయ కార్యదర్శి జిల్లా లింగయ్య, నాయకులు పిచ్చయ్య, ఉపేందర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీను, లింగయ్య, రాంచంద్రు, మధు తదితరులు పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్యాయత్నం

నేలకొండపల్లి: మండలంలోని చెరువుమాధారానికి చెందిన ఓ యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. గ్రామానికి చెందిన డి.శివ (23) గురువారం రాత్రి ఉరి వేసుకోగా.. కుటుంబ సభ్యులు నేలకొండపల్లి ఆస్పత్రికి తీసుకొచ్చారు. అక్కడ ప్రథమ చికిత్స చేయించాక ఖమ్మంతరలించారు. అయితే, శివ ఆత్మహత్యయత్నానికి కారణాలు తెలియరాలేదు.

శ్రీ సీతారామచంద్ర స్వామి తలంబ్రాల పంపిణీ

ఖమ్మం మామిళ్లగూడెం: ఆర్టీసీ భక్తులకు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి కల్యాణ ముత్యాల తలంబ్రాల పంపిణీ కార్యక్రమాన్ని ఖమ్మం డిపో మేనేజర్ బి.శ్రీనివాస్, ఆర్టీసీ సూపర్ వైజర్లు, కార్గో సిబ్బంది సమక్షంలో గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిపో సీఐ ఆర్.రామయ్య, ఏడీసీలు శ్రీహరి, ఏపిరావు, టీఐ విజయలక్ష్మి, రిటైర్డు ఉద్యోగి లింగమూర్తి, లాజిస్టిక్స్ ఖమ్మం డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ వీరభద్రం పాల్గొన్నారు.

'బీసీలు ఓటుబ్యాంకుగానే పరిమితం'

ఖమ్మం మామిళ్లగూడెం: బీసీలను ఓటుబ్యాంకుగానే వాడుకుంటున్నారని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక చైర్మన్ డాక్టర్ కేవీ.కృష్ణారావు ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక పూలే ప్రాంగణంలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీసీల రాజకీయ లబ్ధి పొందటానికి పావులుగా వాడుకుంటున్నారన్నారు. కో కన్వీనర్లు వెంకటరమణ, పద్మాచారి, హనుమంతరావు, సోమరాజ్, మధుగౌడ్, శ్రీనివాస్, గాదరిబాబు, నజీమా, శ్రీనివాస్ నాయక్, రాంబాబు నాయక్, మస్తాన్, జల్లెపల్లి సైదులు, శ్రీనివాసరెడ్డి, ఉపేంద్ర నాయక్, రమేష్‌నాయక్, కిరణ్‌నాయక్, నగేష్, ఆంజనేయులు ఎస్ఎస్‌రావు, వినోద్ నాయక్, నరసింహరావు, ప్రణయ్, గోపి, అన్వేష్ పాల్గొన్నారు.

'రెజొనెన్స్'లో స్ప్రింకిల్స్ వేడుకలు



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న భారతి, పక్కన పాఠశాల డైరెక్టర్లు నాగేంద్రకుమార్, నీలిమ

ఖమ్మం సహకారనగర్: నగరంలోని రెజొనెన్స్ ఎస్‌వీఎం పాఠశాలలో స్ప్రింకిల్స్ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల డైరెక్టర్లు ఆర్‌వి.నాగేంద్రకుమార్, నీలిమలు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైల్డ్‌వెల్ఫేర్ కమిషన్ చైర్మన్ వాసిరెడ్డి భారతి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు బాల్యం నుంచే క్రమశిక్షణ, మంచి అలవాట్లను అలవర్చుకోవాలన్నారు. అనంతరం యుకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పట్టాలు ప్రదానం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపాల్ ప్రసాద్, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన శిక్షణ



విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న దృశ్యం

ఖమ్మం సహకారనగర్: నగరంలోని ఎస్‌బీఐటీ కళాశాలలో టాస్క్ ఆధ్వర్యంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఫ్రంట్ అండ్ టెక్నాలజీస్ శిక్షణ కార్యక్రమం గురువారంతో ముగిసినట్లు కళాశాల చైర్మన్ జి.కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ జి.ధాత్రి, అకాడమిక్ డైరెక్టర్లు శివప్రసాద్, ప్రవీణ్‌కుమార్, సుభాష్‌చందర్, రవీంద్ర బాబు, ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

'సర్వ సాధారణంగా మారిన పేపర్ లీకేజీ'

ఖమ్మంమయూరిసెంటర్: రాష్ట్రంలో ఇటీవల కాలంలో ఏ పరీక్ష అయినా ప్రశ్నాపత్రాల లీకేజీ సర్వ సాధారణంగా మారిందని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటికాల రామకృష్ణ అన్నారు. గురువారం ఎన్టీఆర్ సర్కిల్‌లో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీజేపీ రాజకీయ ప్రయోజనాలకు దుర్మార్గమైన చర్యలకు పాల్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యువరాజ్, చందులాల్, వినయ్, సతీష్, వెంకటరమణ, నరేష్, గోపి, సందీప్, పవన్, సుజాత, మౌనిక, అనూష, స్వప్న, శ్రీలత పాల్గొన్నారు.

బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

బీజేపీ ఆవిర్భావ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను నాయకులు ఆవిష్కరించారు. పలు చోట్ల సేవా కార్యక్రమాలు చేపట్టారు.

–సాక్షి నెట్‌వర్క్



ఖమ్మంరూరల్: బీజేపీ జెండా ఎగురవేస్తున్న కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి



నేలకొండపల్లి: మోటాపురంలో..



తిరుమలాయపాలెం: పాతర్లపాడులో..



కామేపల్లిలో..

పేదల కళ్లల్లో ఆనందానికే కంటి వెలుగు

- మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్
- 25వ డివిజన్‌లో శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి



మహిళకు అద్దాలు అందజేసి చదివిస్తున్న మంత్రి పువ్వాడ, కలెక్టర్ గౌతమ్

ఖమ్మంమయూరిసెంటర్: పేదల కళ్లల్లో ఆనందం నింపడం కోసమే రాష్ట్రప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని రూపొందించిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తెలిపారు. ఖమ్మం 25వ డివిజన్ మేదరబజార్‌లో ఏర్పాటుచేసిన కంటి వెలుగు శిబిరాన్ని మంత్రి గురువారం ప్రారంభించి మాట్లాడారు. కంటివెలుగు శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని ఉచితంగా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. పరీక్షలు చేయడమే కాక అవసరమైన వారికి ఉచితంగా అద్దాలు ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, కలెక్టర్ వీ.పీ.గౌతమ్, సుడా చైర్మన్ విజయ్, కార్పొరేటర్ గోళ్ల చంద్రకళ వెంకట్, మదూరి ప్రసాద్, డీఎంహెచ్ఓ డాక్టర్ మాలతి పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ కమిటీకి సన్మానం

బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ బాధ్యులు గురువారం ప్రమాణ స్వీకారం చేశాక మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు దిరిశాల కృష్ణారావు, ఉపాధ్యక్షుడు మాదిరాజు లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి బసవయ్య తదితరులను మంత్రి సత్కరించారు. అనంతరం పలువురు న్యాయవాదులు బీఆర్ఎస్ లీగల్ సెల్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ బాధ్యులు ప్రవీణ్‌కుమార్, విజయరాఘవ, రావుల వెంకట్, కేవీవీ.లక్ష్మి, సింగం జనార్దన్‌తో పాటు న్యాయవాదులు మేకల సుగుణరావు, కొత్త వెంకటేశ్వరరావు, బిచ్చల తిరుమలరావు, పసుపులేటి శ్రీనివాస్, పొట్ల శ్రీకాంత్, బెల్లం ప్రతాప్, ఇర్షాద్, ఇమ్మడి లక్ష్మీనారాయణ, సింగం జనార్దన్ గౌడ్, బత్తుల బసవ పున్నయ్య తదితరులు పాల్గొన్నారు. కాగా, జిల్లాకు కేటాయించిన ట్రెయినీ ఐపీఎస్ అధికారి అవినాష్‌కుమార్ కూడా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన వెంట నగర ఏసీపీ పీ.వీ.గణేష్ ఉన్నారు.

సీపీఆర్‌పై అవగాహన ఉండాలి



శిక్షణలో భాగంగా సీపీఆర్ చేస్తున్న ఎమ్మెల్యే

కామేపల్లి(కారేపల్లి): సీపీఆర్ శిక్షణ ప్రతీ ఒక్కరికి అవగాహన ఉండి శిక్షణ తీసుకోవాలని, ఆపదలో ఉన్నవారిని సీపీఆర్ తో ప్రాణాలను నిలబెట్టవచ్చునని ఇల్లందు ఎమ్మెల్యే బాణోతు హరిప్రియా నాయక్ అన్నారు. గురువారం కామేపల్లిలోని రైతు వేదికలో సీపీఆర్ శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్యే హరిప్రియానాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీఆర్‌పై వైద్యుల సమక్షంలో ఎమ్మెల్యే శిక్షణ తీసుకున్నారు. అనంతరం సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మండలంలోని రామకృష్ణపురం గ్రామ పంచాయతీ హరిచంద్రాపురం గ్రామంలో ఆంజనేయస్వామి ఆలయంలో బోనాల 16 రోజుల పండుగ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాణోతు సునిత, వైఎస్ ఎంపీపీ అజ్మీర సునిత, ఎంపీడీఓ ఎస్‌కె.సిలార్ సాహెబ్, తహసీల్దార్ కోట రవికుమార్, వైద్యాధికారి ఎస్ చందన, సీడీపీఓ ఎస్ దయామణి, ఎంపీఓ జీవీ సత్యనారాయణ, హెచ్‌సీఓ దూప్‌సింగ్, వైద్యసిబ్బంది తిరుమలయ్య, ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నేలకొండపల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వాస్పత్రిలో సీపీఆర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వాస్పత్రి వైద్యాధికారి డాక్టర్ ఎస్.గీత, వైద్యాధికారులు డాక్టర్.ఆర్.శ్రావణ్‌కుమార్, డాక్టర్.సంధ్యారాణి, పీహెచ్ఎన్‌లు దుర్గ, వాణి, పల్లె దవాఖానా వైద్యులు నిరోషా, అనూష, ఉమామహేశ్వరీ, హెచ్ఈవోలు వీరన్న, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

లైసెన్స్ లేకుంటే నోటీసులిచ్చి సీజ్ చేయండి

సాక్షి ఎఫెక్ట్..



ఇన్‌స్పెక్టర్లతో సమీక్షిస్తున్న ఆర్ఓ

ఖమ్మంమయూరిసెంటర్: నగర పాలక సంస్థ పరిధిలో ఉన్న షాపులకు ట్రేడ్ లైసెన్సులు లేకుంటే ఆ దుకాణ యజమానులకు అపరాధ రుసుము విధించాలని, నోటీసులు జారీ చేసి చట్ట ప్రకారం సీజ్ చేయాలని రెవెన్యూ అధికారి జి.శ్రీనివాసర్ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం 'లైసెన్సా.. మాకేం వద్దు' అను శీర్షికతో సాక్షిలో ప్రచురితమైన కథనానికి స్పందనగా గురువారం రెవెన్యూ అధికారి శ్రీనివాస్ కేఎంసీ కార్యాలయంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, కంప్యూటర్ ఆపరేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఓ మాట్లాడుతూ కేఎంసీ పరిధిలోని ప్రతీ షాప్‌నకు తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ ఉండాలన్నారు. ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం చేసే వారిపై మున్సిపల్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతీ రోజు జారీ చేసిన ట్రేడ్ లైసెన్సుల వివరాలు తెలపాలన్నారు.

హనుమాన్ జయంతి



ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

ఖమ్మంగాంధీచౌక్: చైత్ర శుద్ధ పౌర్ణమి సందర్భంగా హనుమాన్ జయంతి వేడుకలను గురువారం ఖమ్మం నగరంలో విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వీరహనుమాన్ శోభయాత్రను నిర్వహించారు. వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్ కార్యకర్తలు నగరంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ, కార్యదర్శులు ఎస్ శ్రీనివాస్, బాలాజీ, కొత్తపల్లి బ్రహ్మతేజ, వెంకటేశ్వర్లు, గల్లా సత్యనారాయణ, ప్రదీప్, చంద్రశేఖర్ దేవకి వాసుదేవరావు, వెంకటనారాయణ పాల్గొన్నారు.

'ఉపాధి' వేతనం పెంచాలి

తిరుమలాయపాలెం: ఉపాధి కూలీలకు కనీస వేతనాలు కూడా రావడం లేదని మండుతున్న ఎండల్లో పనిచేస్తున్న కూలీలకు రోజుకి రూ.600 పెంచి చెల్లించాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఆర్.శివలింగం డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని తిమ్మక్కపేట, ఎర్రగడ్డ గ్రామాలలో ఉపాధి పనులు చేస్తున్న ప్రదేశాలను ప్రతినిధి బృందం సభ్యులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చుంచు భిక్షం, పోటు పెంటయ్య, వెంకన్న, తిరపయ్య, కాంతమ్మ, నవీన్, రమణ తదితరులు పాల్గొన్నారు.



కూలీలతో మాట్లాడుతున్న నాయకులు

అటెన్షన్ ప్లీజ్

అతుకుల బొంతలా రోడ్డు..



నగరంలో మామిళ్లగూడెం బ్రిడ్జి కింద గల రోడ్డు అతుకులతో ఉండటంతో వాహనచోదకులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు పూర్తిగా ధ్వంసమైయినప్పుడు మాత్రం తాత్కాలికంగా రోడ్డు వేయడం అందులో అతుకులు ఏర్పడ్డాయి. ప్రధానంగా మూడు కూడలీల ప్రధాన రహదారి కావడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతేగాక బ్రిడ్జి కింద ఉన్న మున్సిపల్ పైపులైన్ పగలడంతో నిత్యం నీళ్లు రావడంతో బురదమయంగా మారుతుంది. ఇప్పటికైనా పూర్తిస్థాయి రోడ్డు వేసి సమానంగా ఉండే విధంగా చేయాలని స్థానికులు, వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

- ఖమ్మం స్పోర్ట్స్

ప్రశ్నించాల్సిన అధికారి : ఎస్. వెంకటేశ్వర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్
సెల్ నంబర్ : 9177236224